క్లుప్తంగా

సీఎం సహాయనిధి చెక్కు అందజేత



జగ్గయ్యపేట అర్బన్: అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదల కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న ముఖ్యమంత్రి సహాయ నిధి పథకాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను అన్నారు. బుధవారం పట్టణంలో జరిగిన కార్యక్రమంలో వత్సవాయి మండలం, చిట్యాల గ్రామానికి చెందిన అరిగెల వెంకట్రావమ్మకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన రూ.19 వేల చెక్కును లబ్ధిదారుని కుటుంబ సభ్యులకు అందజేశారు.

200 మందికి వైద్య పరీక్షలు

అనిగండ్లపాడు(పెనుగంచిప్రోలు): ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ బి.జ్యోతి బ్రహ్మం అన్నారు. బుధవారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో జైన్ ఎవాంజిలికల్ మిషనరీ స్కూల్, జొన్నలగడ్డ వారి సహకారంతో హైదరాబాద్‌కు చెందిన గ్రేస్ క్యాన్సర్ ఫౌండేషన్, ఖమ్మంకు చెందిన గ్లోబల్ సర్వీస్ సొసైటీ వారిచే ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 200 మంది రోగులకు వివిధ రకాల పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు.

మామిడిలో సస్యరక్షణపై అవగాహన

నందిగామ: ఎప్పటికప్పుడు మామిడి రైతులు జాగ్రత్త చర్యలు తీసుకుంటే నాణ్యమైన దిగుబడి పొందవచ్చని ఉద్యాన శాఖాధికారిణి ఎస్.నీలిమ సూచించారు. మండలంలోని కంచల గ్రామ పరిసర ప్రాంతాల్లో మామిడి తోటలను బుధవారం ఆమె పరిశీలించారు. చెట్లకు వస్తున్న పూత పరిశీలించి పోషణ వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రస్తుతం కనిపిస్తున్న తేనె మంచు పురుగు, తామర పురుగుల నివారణకు తీసుకోవలసిన చర్యలపై రైతులకు వివరించారు. 10 సంవత్సరాలు పైబడిన మామిడి చెట్ల పోషణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీలకు ప్రాధాన్యం

జగ్గయ్యపేట అర్బన్: ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీసీలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ ఎక్కువ సీట్లు కేటాయించినందుకు జగ్గయ్యపేట మైనార్టీలు హర్షం వ్యక్తం చేశారు. రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ ఏ ముఖ్యమంత్రి ఇలాంటి ఆదర్శవంతమైన, సాహసోపేతమైన నిర్ణయం తీసుకోలేదన్నారు. ఈ సందర్భంగా బుధవారం మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ హఫీజున్నీసా, మున్సిపల్ కోఆప్షన్ సభ్యురాలు షేక్ బషీరున్నీసా తదితర ముస్లిం మైనార్టీలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభానుకు ధన్యవాదాలు తెలిపారు.

నిబంధనలు పాటించకపోతే చర్యలు తప్పవు

ఎస్‌హెచ్‌ఓ సతీష్



నందిగామ: వాహన చోదకులు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని ఎస్‌హెచ్‌ఓ సతీష్ పేర్కొన్నారు. పట్టణంలోని పలు ప్రాంతాల్లో బుధవారం వాహన తనిఖీలు నిర్వహించారు. నిబంధనలు పాటించని 11 ద్విచక్ర వాహనాలు, రెండు ఆటోలు సీజ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్‌హెచ్‌ఓ మాట్లాడుతూ వాహనం నడిపే ప్రతి ఒక్కరు లైసెన్సు కలిగి ఉండాలన్నారు. ముఖ్యంగా మైనర్లకు వాహనాలు ఇస్తే సంబంధిత వాహన యజమాని పై చర్యలు తీసుకుంటామన్నాన్నారు. మద్యం సేవించి వాహనం నడిపితే చర్యలు కఠినంగా ఉంటాయన్నారు. ఆటో డ్రైవర్లు తప్పనిసరిగా నిబంధనలు పాటించాలని, పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకుంటే ఆటోను సీజ్ చేస్తామన్నారు. సరైన ధ్రువపత్రాలు ఉండాలన్నారు. పరిమితికి మించి ప్రయాణికులు ఉన్న ఆటోలో ఎక్కువ వద్దని ఆయన ప్రజలకు సూచించారు. ఈ తనిఖీలలో పలువురు పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సాక్షి

సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.

వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు | వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు | శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు

అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.

నందిగామ డివిజన్

79950 92114 (నందిగామ)
99122 20547 (జగ్గయ్యపేట)

Office mail : sakshiads@gmail.com

ఇళ్ల ముంగిటకే మత్స్య ఉత్పత్తులు

- మత్స్య రైతులకు అండగా 'మన చేప–మన ఆరోగ్యం'
- రాయితీపై నిరుద్యోగులకు వాహనాలు
- ఫిష్ ఆంధ్ర వాహనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జగన్‌మోహనరావు



ఫిష్ ఆంధ్ర మొబైల్ వాహనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జగన్‌మోహనరావు

నందిగామ టౌన్: నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మన చేప–మన ఆరోగ్యం కార్యక్రమంలో భాగంగా మినీ ఫిష్ ఆంధ్ర అవుట్ లెట్లను రూపొందించారని ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహనరావు పేర్కొన్నారు. పట్టణ సమీపంలోని అనాసాగరంకు చెందిన దామాల కొండకు రాయితీపై మంజూరైన ఫిష్ ఆంధ్ర మొబైల్ వాహనాన్ని బుధవారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా జగన్‌మోహనరావు మాట్లాడుతూ ఆక్వా ఉత్పత్తులు, ఎగుమతులలో దేశంలోనే మన రాష్ట్రం అగ్రగామిగా ఉందన్నారు. స్థానికంగా మత్స్య ఉత్పత్తుల వినియోగం పెంచేందుకు ఫిష్ ఆంధ్ర పేరిట ఆక్వా హబ్‌లు, రిటైల్ అవుట్ లెట్‌లు, మొబైల్ వాహనాల ద్వారా చేపలు, రొయ్యలను విక్రయించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

ఆక్వా రంగానికి ప్రోత్సాహం..

ఆక్వా రైతులకు మార్కెటింగ్, నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు జగన్‌మోహన్‌రెడ్డి వినూత్న కార్యక్రమానికి నాంది పలికారని తెలిపారు.

అన్ని సదుపాయాలతో..

ప్రభుత్వం అందజేస్తున్న ఫిష్ ఆంధ్ర మొబైల్ వాహనాలలో 200 కిలోల మత్స్య ఉత్పత్తులు ఉంచుకునేలా వెసులుబాటుతో పాటు 20 లీటర్ల సామర్థ్యం కలిగిన రెండు ఐస్ బాక్సులు, వేయింగ్ మిషన్, మైక్ సౌకర్యం, ఆక్వా ఉత్పత్తులకు డ్రెస్సింగ్ చేసే సదుపాయాలను కల్పించటం జరిగిందని చెప్పారు. కౌన్సిల్ సభ్యుడు పాకాలపాటి కిరణ్, నాయకులు చిరుమామిళ్ల చైతన్యకుమార్, ఈశ్వరప్రగడ రంగారావు, బండ్లమూడి మాధవరావు, జిల్లా మత్స్య శాఖాధికారి నాగరాజు, ఏడీఏ చక్రాణి, అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్ లెనిన్‌బాబు, ఫీల్డ్ మాన్ రంగారావు, గ్రామ మత్స్య సహాయకుడు రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి నిరోధకులుగా టీడీపీ నేతలు

- ఎమ్మెల్సీ అరుణకుమార్..
- నిబంధనలకు అనుగుణంగానే చెట్ల తొలగింపు



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ అరుణకుమార్

నందిగామ టౌన్: టీడీపీ నాయకులు, మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అభివృద్ధి నిరోధకులుగా మారారని శాసన మండలి సభ్యుడు డాక్టర్ మొండితోక అరుణకుమార్ విమర్శించారు. స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో బుధవారం రాత్రి ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. అరుణకుమార్ మాట్లాడుతూ సీఎం రోడ్డుతో సహా పట్టణంలోని అన్ని ప్రధాన రహదారులను విస్తరించి అభివృద్ధి చేస్తుంటే అభివృద్ధిని అడ్డుకునేందుకు చెట్లు–ఆకుల పేరుతో అవినీతికి పాల్పడుతున్నారని నానా యాగి చేస్తున్నారని విమర్శించారు.

నిబంధనలకు అనుగుణంగానే..

రోడ్ల విస్తరణలో భాగంగా ఇరుపక్కలా ఉన్న చెట్లను ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగానే తొలగిస్తున్నామని అరుణకుమార్ తెలిపారు. అటవీ, ఆర్అండ్‌బీ, నగర పంచాయతీ, రెవెన్యూ, విద్యుత్, తదితర శాఖల సంయుక్త ఆధ్వర్యంలో జిల్లా అధికారుల అనుమతితో చెట్లకు విలువ కట్టి టెండర్ ప్రక్రియతో చెట్ల తొలగింపు చేపట్టామని తెలిపారు. సంబంధిత ప్రభుత్వ శాఖలు సంయుక్తంగా నిర్ధారించి విలువ కట్టిన చెట్లకు మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ఏ ప్రాతిపదికన ఏ సలహాదారుని సూచనతో చెట్ల విలువను రూ.50 లక్షలకు నిర్ధారించారో చెప్పాలని డిమాండ్ చేశారు. అధికారులు చెట్లకు రూ.1.36 లక్షల విలువ కడితే మీరు రూ.50 లక్షలు అంటున్నారు. నగర పంచాయతీకి రూ.3 లక్షలు చెల్లించి ఆ చెట్లను తీసుకెళ్లాలని సూచించారు.

సంకల్పంతో పని చేస్తున్నాం..

నందిగామను 'నవ నందిగామ'గా తీర్చిదిద్దేందుకు తాను, ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు సంకల్పంతో పని చేస్తున్నామన్నారు. గాంధీ సెంటర్‌లో విగ్రహాలను క్రమ పద్ధతిలో ఏర్పాటు చేసి అభివృద్ధి చేస్తామంటే మీ పార్టీ పట్టణ అధ్యక్షుడితో కోర్టును ఆశ్రయించి పనులను అడ్డుకోవటాన్ని ఏమంటారని ప్రశ్నించారు.

మీరు ఏం చేశారో చెప్పగలరా?..

30 ఏళ్లలో మీరు చేయలేని అభివృద్ధిని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సహకారంతో చేసి చూపుతున్నామన్నారు. 100 పడకల ఆస్పత్రి, కేంద్రీయ విద్యాలయం తీసుకువచ్చాం, రెండు అర్బన్ హెల్త్ క్లినిక్‌లు నిర్మించాం..సీఎం రోడ్డును విస్తరించి అభివృద్ధి చేసి చూపించాం. మురుగు నీటి పారుదల సమస్యను శాశ్వతంగా పరిష్కరించామని మీ హయాంలో ఏం చేశారో చెప్పగలరా అని ఆయన ప్రశ్నించారు. కార్మాగారాల యాజమాన్యాలతో మాట్లాడి సీఎస్ఆర్ గ్రాంట్ కింద అభివృద్ధి నిధులను తెప్పించి నగర పంచాయతీ ఖతాలో జమ చేయించామన్నారు. ఏఎంసీ చైర్మన్ మహ్మద్ మస్తాన్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ కన్వీనర్ దొంతిరెడ్డి దేవేందర్ రెడ్డి, నాయకులు గుడివాడ సాంబశివరావు, దాసు, నాయకులు పాల్గొన్నారు.

డ్రెయినేజీ వ్యవస్థపై ప్రత్యేక దృష్టి

మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర



రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర

జగ్గయ్యపేట అర్బన్: పట్టణంలో రోడ్లు, డ్రెయినేజీ వ్యవస్థపై ప్రత్యేక దృష్టి సారించి వాటి ఏర్పాటుకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర తెలిపారు. బుధవారం స్థానిక సీతారామపురంలో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఉదయభాను సహకారంతో రానున్న రోజుల్లో ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి పనులను చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రోడ్లు, డ్రెయినేజీ వ్యవస్థపై పూర్తి స్థాయి దృష్టి సారించామని, త్వరలోనే జగ్గయ్యపేటను స్వచ్ఛ జగ్గయ్యపేటగా మారుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శివకోటేశ్వరరావు, వైఎస్సార్ సీపీ నాయకులు పఠాన్ ఫిరోజ్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

ఇసుక లోడు లారీల అడ్డగింత

సీఐ చొరవతో ఆందోళన విరమణ

కంచికచర్ల: మండలంలోని గనిఆత్కూరు కృష్ణానది ఇసుక రీచ్ నుంచి ఇసుకను తరలిస్తున్న లారీలను బుధవారం గ్రామస్తులు అడ్డుకున్నారు. నందిగామ రూరల్ సీఐ ఐవీ నాగేంద్రకుమార్, ఎస్ఐ పీవీఎస్ సుబ్రహ్మణ్యం ఘటనా స్థలానికి చేరుకున్నారు. ఇసుక తవ్వకాలు జరిపేందుకు అనుమతులు లేవని గ్రామస్తులు సీఐకు చెప్పారు. దీంతో రీచ్ నిర్వాహకులను పిలిచి విచారించారు. వారు ఇసుక రీచ్ నుంచి ఇసుక తవ్వకాలు చేయవచ్చని ప్రభుత్వం జీఓ నంబర్‌తో అనుమతులు ఇచ్చిన కాపీ నకలును సీఐకి చూపించారు. విషయం గ్రామస్తులకు వివరించడంతో గ్రామస్తులు ఆందోళన విరమించారు.

రూ.20 లక్షలతో డ్రెయినేజీ నిర్మాణం

లింగగూడెం(పెనుగంచిప్రోలు): గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా గ్రామంలో డ్రెయినేజీ నిర్మాణాలకు మోక్షం లభించింది. గ్రామంలో ఇటీవల పర్యటించిన స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను ప్రతి గడపను సందర్శించి ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. అత్యవసరంగా గ్రామానికి అవసరమైన డ్రెయినేజీ నిర్మాణానికి ఆదేశించారు. ఈ మేరకు పూర్తయిన నిర్మాణ పనులను బుధవారం సర్పంచ్ బరిగెల మంగమ్మ, ఎంపీటీసీ సభ్యులు వెంకట్రామయ్య, గ్రామ కార్యదర్శి ప్రవీణ్‌లు సందర్శించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రజలు నుంచి వచ్చిన సమస్యలను విన్న స్థానిక ఎమ్మెల్యే సహకారంతో గ్రామంలో సుమారు రూ.20 లక్షలతో 840 మీటర్ల డ్రెయినేజీనిర్మాణం చేపట్టామన్నారు. భవిష్యత్తులో గ్రామంలో మిగిలిన ప్రాధాన్యతా కార్యక్రమాలు పూర్తి చేస్తామన్నారు.

ఎన్నుకున్న మార్గంలో పయనించాలి

జగ్గయ్యపేట అర్బన్: విద్యార్థులు ఎన్నుకున్న మార్గంలో పయనిస్తే సాధారణ డిగ్రీ అసాధారణ జీవితానికి అవకాశం కల్పిస్తుందని లార్స్ ఓవర్ సీస్ సంస్థ ప్రతినిధులు తెలిపారు. బుధవారం స్థానిక జేఆర్సీ–విశ్వభారతి కళాశాలలో డిగ్రీ సైన్స్ అండ్ ఆర్ట్స్ ఫైనల్ విద్యార్థులకు విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఓవర్ సీస్ అంతర్జాతీయ సంస్థ ప్రతినిధులు సతీష్, దినేష్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. డిగ్రీ తరువాత ఏంటనే అనే అంశంపై అవగాహన కల్పించారు. డిగ్రీ తర్వాత విద్యావకాశాలను వివరించారు. ప్రిన్సిపాల్ కేఎస్.రమేష్, వైస్ ప్రిన్సిపాల్ జె.తిరుపతిరావు, ధరణికోట వెంకటరమణ, వీవీఎల్.నారాయణరావు, కిరణ్, సతీష్ పాల్గొన్నారు.

విద్యుత్ లైన్ల పనుల పరిశీలన

జగ్గయ్యపేట అర్బన్: ఇప్పటి వరకు చిల్లకల్లు గ్రామ పంచాయతీలో ఉండి, ఏడాది క్రితం జగ్గయ్యపేట పురపాలక సంఘ పరిధిలోకి వచ్చిన 8వ వార్డు తొర్రగుంటపాలెంను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే ధ్యేయంగా ముందుకు పోతున్నట్లు ఆవార్డు కౌన్సిలర్, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ యువజన నాయకుడు సామినేని వెంకట కృష్ణ ప్రసాద్ అన్నారు. బుధవారం తొర్రగుంటపాలెంలో జరుగుతున్న నూతన విద్యుత్ స్తంభాలకు ఎల్‌టీ లైన్ ఏర్పాటు పనులను ఆయన పర్యవేక్షించారు. ఆయన మాట్లాడుతూ తొర్రగుంటపాలెంలో తాగునీటి కోసం కుళాయిలతో పాటు ఆర్వో ప్లాంట్ ఏర్పాటుచేసి తక్కువ ధరకే మినరల్ వాటర్ అందజేస్తున్నట్లు తెలిపారు. సీసీ రోడ్లు, డ్రెయిన్లు, విద్యుత్ స్తంభాలు, నూతన విద్యుత్ లైన్లు, వీధి లైట్లు ఏర్పాటు చేస్తున్నామని వివరించారు.

గణిత ప్రయోజన వేదిక బోర్డుల ఏర్పాటు

అన్నవరం(జగ్గయ్యపేట): స్థానిక మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో గణిత ప్రయోజన వేదిక బోర్డులను బుధవారం ఎంఈవో రవీందర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలోని గోడలపై ఉపాధ్యాయులు గణితాలను బోర్డులపై ఏర్పాటు చేశారని చెప్పారు. ప్రయోజన వేదికలో పాఠశాల, కళాశాలల విద్యార్థులకు గ్రామంలోని నిరుద్యోగులకు పోటీ పరీక్షలకు ఉపయోగపడతాయని చెప్పారు. గ్రామంలోని ప్రధాన సెంటరులోని గోడలకు కూడా ఉపాధ్యాయులు ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాఘవయ్య, శ్రీదేవి, ఉషారాణి, విజయలక్ష్మి, నాగేశ్వరరావు, వెంకట్రావ్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

క్రైస్తవుల తపోదీక్షలు ప్రారంభం



పేటలోని ఆర్‌సీఎం చర్చి వద్ద తపో దీక్షలను స్వీకరించిన వారితో ఫాదర్ స్వామినాథం

జగ్గయ్యపేట అర్బన్: క్రైస్తవుల జీవితంలో తపస్సు కాలం ఓ ప్రముఖ మజిలీ అని స్థానిక తిరుహృదయ ఆర్‌సీఎం చర్చి ఫాదర్ రెవ స్వామినాథం అన్నారు. విభూది బుధవారం సందర్భంగా స్థానిక తిరుహృదయ ఆర్‌సీఎం చర్చిలో దివ్యబలి పూజ నిర్వహించారు. ఫాదర్ రెవ స్వామినాథం ప్రసంగిస్తూ 40 రోజుల పాటు ప్రార్థనలు, ఉపవాసాలు, దానధర్మాలతో సాగే ఈ తపస్సు కాలం మనిషి పవిత్రతకు, పరిపూర్ణతకు పట్టుకొమ్మలన్నారు. హృదయ పరివర్తనకై యేసుక్రీస్తు ఇచ్చిన పిలుపును స్వీకరించి తమ జీవితాలను పునః పరిశీలన చేసుకుంటూ ప్రేమ, సేవ, క్షమాగుణాలను అనుభవించడానికి ఉపయోగపడే పవిత్ర సమయమే ఈ తపస్సు కాలం అన్నారు. ఇది విభూది బుధవారంతో మొదలై గుడ్ ఫ్రైడే తో ముగుస్తుందన్నారు. సంఘస్తులకు గురువులు విభూదిని పంచిపెట్టగా, సుమారు 200 మంది గురువుల చేతుల మీదుగా తపో దీక్ష స్వీకరించారు.

పలు చర్చిల్లో ప్రార్థనలు....

భస్మ బుధవారం సందర్భంగా పట్టణంలోని పలు చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. స్థానిక పోస్టాఫీసు వద్ద ఉన్న సెయింట్ థామస్ సీఎస్ఐ టౌన్ చర్చిలో డీసరీ చైర్మన్ డాక్టర్ డి.రాజు దైవ సందేశం ఇచ్చారు. చర్చి కమిటీ సభ్యులు, స్త్రీల మైత్రి, యూత్ సభ్యులు పాల్గొన్నారు. కోదాడ రోడ్డులో ఉన్న బేతెస్థ చర్చి, బలుసుపాడు రోడ్డులోని బేతేలు చర్చి, క్రిస్టియన్‌పేట, విలియంపేటలలోని సీఎస్ఐ, జీజీఎఫ్ మినిస్ట్రీస్ చర్చిలు, ఆటోనగర్‌లో ఆమోద ఇండస్ట్రీస్‌లోని చర్చి, తొర్రగుంటపాలెంలోని సియోను చర్చి, ఆర్టీసీ కాలనీలోని హోసన్నా ప్రార్థనామందిరం, కాకానినగర్‌లోని షాలేం చర్చిలలో ఆయా పాస్టర్లు, సంఘాల ఆధ్వర్యంలో ప్రార్థనలు నిర్వహించారు.

పని తీరుతోనే రానున్న కాలంలో గుర్తింపు

విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను



మాట్లాడుతున్న విప్ ఉదయభాను

జగ్గయ్యపేట: గృహ సారథుల పని తీరుతోనే రానున్న కాలంలో గుర్తింపు ఉంటుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే సామినేని ఉదయభాను పేర్కొన్నారు. మండలంలోని విశాఖ స్టీల్‌ప్లాంట్, చిల్లకల్లు పాలశీతలీకరణ భవనం, అనుమంచిపల్లిలో బుధవారం గృహ సారథులు, సచివాలయ కన్వీనర్‌లతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మూడున్నరేళ్ల పాలనలో సంక్షేమ పథకాలను అన్ని వర్గాలకు అందించారన్నారు. మార్చి 18 నుంచి 24 వరకు జగనన్నే మా భవిష్యత్తు పేరుతో ప్రతి ఇంటికీ వెళ్లే కార్యక్రమాన్ని చేపట్టాలన్నారు. మా నమ్మకం నువ్వే జగన్ పేరుతో ముద్రించిన స్టిక్కర్‌లను ప్రతి గడపకు అంటించి గత ప్రభుత్వ పాలనకు మన పాలనకు వ్యత్యాసం తెలపాలని సూచించారు. సచివాలయ కన్వీనర్‌లు, గృహ సారథులు వారికి అప్పగించిన బాధ్యతలను నెరవేర్చాలని తెలిపారు. కేడీసీసీ చైర్మన్‌తన్నీరునాగేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ ముత్తినేని విజయశేఖర్, మండల కన్వీనర్ చిలుకూరి శ్రీనివాసరావు, కౌన్సిలర్ సామినేని వెంకట కృష్ణ ప్రసాద్, సచివాలయ కన్వీనర్‌లు దొంగల జానకిరామయ్య, కన్నమాల శామ్యూల్, నాయ కులు నంబూరి రవి, పానుగంటి నాయుడు, ఆవుల శ్రీనివాసరావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఓపెన్ ఆడిటోరియం నిర్మాణానికి కృషి

- ఎమ్మెల్సీ అరుణకుమార్..
- కళాకారులకు నగదు బహుమతి అందజేత



నగదు బహుమతిని అందజేస్తున్న ఎమ్మెల్సీ అరుణకుమార్

నందిగామ టౌన్: నందిగామలో త్వరలోనే ఓపెన్ ఆడిటోరియం నిర్మించేందుకు కృషి చేస్తామని, నియోజకవర్గంలో కళాకారుల అభివృద్ధితో పాటు కళారంగ వైభవానికి ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహనరావు, తాను పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని శాసన మండలి సభ్యుడు డాక్టర్ మొండితోక అరుణకుమార్ పేర్కొన్నారు. బళ్లారి రాఘవా కళా సమితి ఆధ్వర్యంలో స్థానిక గాంధీ సెంటర్‌లో అంతర్జాతీయ మాతృబాషా దినోత్సవం మంగళవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అరుణకుమార్ మాట్లాడుతూ కళారంగ అభివృద్ధికి, కళాకారులను ప్రోత్సహించేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. కళలతో ప్రజల్లో చైతన్యాన్ని కలిగించే కార్యక్రమాలు నిర్వహించటం స్ఫూర్తిదాయకమని కొనియాడారు.

కళాకారులకు ఆర్థిక సహకారం..

రంగం ప్రజా సాంస్కృతిక వేదిక నిర్వాహకులకు రూ.లక్షతో పాటు మాతృభాషా దినోత్సవంలో పాల్గొన్న ప్రతి కళాకారునికి రూ. 10 వేలను అరుణకుమార్ బహుమతిగా అందజేశారు. మాజీ ఉప సభాపతి మండలి బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ నందిగామలో ఇటువంటి కార్యక్రమం నిర్వహించటం తమకు గర్వంగా ఉందన్నారు. బబ్బెళ్లపాటి గోపాలకృష్ణ సాయి రాష్ట్ర నలుమూలల్లోని కళాకారులతో ప్రదర్శనలు ఇప్పించి వారికి ఆర్థికంగా చేదోడు వాదోడుగా ఉంటున్నారని కొనియాడారు. మాజీ రాజ్యసభ సభ్యుడు తులసీరెడ్డి, నాయకులు చిరుమామిళ్ల చైతన్యకుమార్, రేపాల మోహనరావు, గరికపాటి భాస్కరం, బిట్టు రమేష్, పలువురు నాయకులు, కళాకారులు పాల్గొన్నారు.

భూహక్కు పత్రాలతో హాజరు కావాలి

నందిగామ ఆర్డీఓ రవీంద్రరావు



హద్దురాళ్ల ఏర్పాటును పరిశీలిస్తున్న ఆర్డీఓ రవీంద్రరావు, తహసీల్దార్ రాజకుమారి

కంచికచర్ల: రైతులు పొలాలకు భూ హక్కు పత్రంతో హాజరుకావాలని నందిగామ ఆర్డీఓ రవీంద్రరావు కోరారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని పరిటాల గ్రామంలో జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకంలో భాగంగా 6,208 ఎకరాలను రీ సర్వే చేసి రైతులకు పట్టాలు పంపిణీ చేశామని నందిగామ ఆర్డీఓ ఏ రవీంద్రరావు అన్నారు. బుధవారం ప్రభుత్వం పంపిణీ చేసిన భూములకు సరిహద్దు రాళ్లను పాతారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ గత రెండు రోజుల నుంచి రైతుల పొలాల్లో సరిహద్దు రాళ్లను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. స్టోన్ ప్లాంటేషన్ వచ్చే నెల మార్చి 15తేదీలోగా సరిహద్దురాళ్లను పాతేలాచర్యలు తీసుకుంటామని అన్నారు. రైతులు, కౌలురైతులు సహకరించాలన్నారు. తహసీల్దార్ వడ్డేశ్వరపు రాజకుమారి డివిజనల్ సర్వే ఆఫ్ ఇండియా రవీంద్రనాథ్, డెప్యూటీ తహసీల్దార్ ఆఫ్ సర్వేయర్ నంద్రు అనూష్‌కుమార్, వీఆర్వోలు వేములప్రదక్షిణరావు, శ్రీలక్ష్మీ,రైతులు పాల్గొన్నారు.

రీ సర్వేతో తొలగనున్న వివాదాలు

నరసింహారావుపాలెం(వీరులపాడు): జగనన్న శాశ్వత భూహక్కు–భూ రక్ష పథకంతో భూ వివాదాలు తొలగిపోతాయని తహసీల్దార్ ఆశయ్య నాయక్ పేర్కొన్నారు. మండలంలోని నరసింహారావుపాలెం గ్రామంలో నిర్వహిస్తున్న భూముల రీ సర్వేను సర్పంచ్ బొమ్మిశెట్టి దుర్గాదేవి, ఏఎంసీ మాజీ చైర్మన్ బొమ్మిశెట్టి భాస్కరరావులతో కలిసి బుధవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ రెవెన్యూ పరిధిలో సుమారు 1388.5 ఎకరాలకు సర్వే జరుగుతుందన్నారు. సర్వేకు రైతులు సహకరించాలని కోరారు. ఎంపీటీసీ సభ్యులు శీలం రమణారెడ్డి, నాయకులు మాధవరెడ్డి, పచ్చాల కోటేశ్వరరావు, సర్వే సిబ్బంది, పలువురు నాయకులు పాల్గొన్నారు.

దాములూరు మేజర్‌కు సాగునీరందించాలి

వత్సవాయి: పంటలు పూర్తయ్యేంతవరకు దాములూరు మేజర్ కాలువకు సాగునీరందించాలి సీపీఎం మండల అధ్యక్షుడు మండేపూడి చంద్రశేఖర్ కోరారు. బుధవారం వత్సవాయిలోని మండల పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ కాలువ కింద వేములనర్వ, వత్సవాయి, కంభంపాడు, తాళ్లూరు, మాచినేనిపాలెం, పెనుగంచిప్రోలు మండలంలోని జొన్నలగడ్డ కంచికచర్ల మండలంలోని దాములూరు వరకు సాగునీరందుతుందన్నారు. ప్రస్తుతం మిర్చి మొక్కజొన్న, వేసి ఉండడంతో నీటి సరఫరా బంద్ చేయడంతో రైతులు ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. మొక్కజొన్న కంకి దశలో ఉండడంతో నీటి అవసరం ఎక్కువ. నీరు సకాలంలో లేని పక్షంలో రైతులు తీవ్రంగా నష్టపోతారని గుర్తుచేశారు. పంటలు పూర్తిచేసుకునేవరకు సాగునీటిని విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో రైతు సంఘ మండల కార్యదర్శి చిరుమామిళ్ల హనుమంతురావు, కౌలు రైతు సంఘ కార్యదర్శి తమ్మినేని రమేష్, కనకపుడి పటేల్, బి.రాము పాల్గొన్నారు.

నేడు మండల సర్వసభ్య సమావేశం

పెనుగంచిప్రోలు: స్థానిక మండల పరిషత్ సర్వసభ్య సమావేశం గురువారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో జరుగుతుందని ఎంపీడీఓ ఎస్‌వీ ప్రసాద్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపీపీ మార్కపూడి గాంధీ అధ్యక్షతన మధ్యాహ్నం 2 గంటలకు జరిగే ఈసమావేశానికి ఎంపీటీసీలు, అధికారులు తప్పక హాజరు కావాలన్నారు. అభివృద్ధి పనులు, చేపట్టాల్సిన పనులపై సమీక్ష జరుగుతుందని ఆయన వివరించారు.

SBI భారతీయ స్టేట్ బ్యాంక్
కోదాడ రోడ్ బ్రాంచి, జగ్గయ్యపేట, కృష్ణా జిల్లా

స్థిరాస్థి ఈ-వేలం అమ్మకం బహిరంగ ప్రకటన తేది.27-03-2023

ధరావత్తు చెల్లించుటకు గడువు తేది మరియు సమయం ది.24-03-2023 సాయంత్రం 4.00 గం.లకు మరియు డాక్యుమెంట్లు ఆన్‌లైన్‌లో దాఖలు చేయుటకు చివరి తేది మరియు సమయము ది.24-03-2023 సాయంత్రం 5.00 గం.లవరకు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం-2002 (2002 చట్టంలోని 54) మరియు దానిక్రింద చేయబడిన రూల్స్ మేరకు అధీకృత అధికారిచే చూపట్టబడిన దిగువ తెలిపిన వివరముల ప్రకారం సెక్షన్ 13(4) నిబంధనల ప్రకారం ఆస్తి యొక్క స్వాధీనతకు కొనసాగింపుగా దిగువ షెడ్యూల్‌లో తెలిపిన ఆస్తులను దిగువ నిర్దేశించబడిన 13(2) సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002 నియమ నిబంధనలకు లోబడి "ఎక్కడ ఎలా ఉన్నది, అక్కడ అది అలానే" ప్రాతి పదికన దిగువ తెలిపిన వివరముల ప్రకారం ఇ-వేలం వెబ్ సైట్ https://www.mstcecommerce.com ద్వారా విక్రయించబడును.

ఋణగ్రహీత(ల) పేరు: శ్రీ రామిశెట్టి సత్యనారాయణ, తండ్రి: సుబ్బారావు

బకాయి మొత్తం: రూ. 15,78,398/- మరియు చెల్లించవలసిన కాంట్రాక్చువల్ రేటు ప్రకారం వడ్డీ + ఇతర ఖర్చులు మరియు బ్యాంకు ఛార్జీలతో సహా ది. 28-09-2022 నుండి & డిమాండ్ నోటీసు తేది: 27-09-2022

స్థిరాస్తి యజమాని పేరు: శ్రీ రామిశెట్టి సత్యనారాయణ, తండ్రి: సుబ్బారావు

స్థిరాస్తి వివరము: కృష్ణా జిల్లా, జగ్గయ్యపేట మునిసిపాలిటి పరిధి & మండలం, ఆర్‌టిసి కాలని, ప్లాట్ నెం.1 మధ్య భాగం, ఆర్‌యస్ నెం.337/2లోని 90.71 చ॥గజలు (రోడ్డు విస్తరణ తరువాత) నిర్మించిన భవనము, రిజిష్టర్డ్ సేల్ డీడ్ నెం.2881/2021, తేది:28-05-2021, జగ్గయ్యపేట జెయస్‌ఆర్‌ఓ. కృష్ణా జిల్లా. హద్దులు: తూర్పు: శ్రీమతి దివ్వెల నాగస్వరూపరాణి గారి ప్లాట్ నెం.9, దక్షిణం: శ్రీ వారిశెట్టి శ్రీనివాస్ గారి ప్లాట్ నెం. 1 పార్టు (దక్షిణ భాగం), పడమర: 25 లింకుల వెడల్పుగల రోడ్డు, ఉత్తరం: రామిశెట్టి సత్యనారాయణ గారి ప్లాట్ నెం. 1 పార్టు (ఉత్తర భాగం).

రిజర్వు ధర: రూ. 7,23,000/- | ధరావత్తు: రూ. 72,300/- | బిడ్ పెంపుదల: రూ.10,000/-

ఇ-వేలం తేదీ & సమయం: 27-03-2023 ఉ॥11.00 గం॥ల నుండి మ॥ 01.00 గం॥ వరకు

సొమ్మును సమర్పించుటకు A/c No:37608343139, Name: branch Parking Account with INB05378, IFSC Code: SBIN0005378, SBI, Kodada Road Branch, Jaggayyapeta వెబ్‌పోర్టల్ https://www.mstcecommerce.com (యూజర్ ఐడి & పాస్‌వర్డ్ ఉచితంగా https://www.mstcecommerce.com లో రిజిష్టర్ చేసుకొన్న పేరు మీద లభించును) ద్వారా పాస్‌వర్డ్ & లాగిన్ ఐడి కలిగివుండవలెను.

తమ బిడ్లు దాఖలు చేయుటకు మరియు ఇ-వేలా M/s. MSTC. Limited., టోల్ ఫ్రీ నెం: 033-22901004 వారి వెబ్ పోర్టల్ https://www.mstcecommerce.com/auctionhome/ibapi మరియు పై లభించు ఇ-వేలపు నియమ నిబంధనల పూర్తి వివరములు పరిశీలించవలసినదిగా బిడ్డర్లను కోరుచున్నాము. ఆసక్తిగల బిడ్డర్లు ఆస్తుల తనిఖీ కొరకు అథరైజ్డ్ ఆఫీసర్, ఫోన్ నెం.9908524803, ఇ-మెయిల్ ఐడి: sbi.05378@sbi.co.in మరియు రికవరీ ఏజెన్సీ సంప్రదించవలసిన ఫోన్ నెం: 7013439314 వారిని బ్యాంకు పనిదినములలో సంప్రదించవచ్చును.

ప్రదేశం : జగ్గయ్యపేట
తేది : 22-02-2023

సం/- అధీకృత అధికారి
భారతీయ స్టేట్ బ్యాంక్